# బాగున్నారా మాష్టారూ?

కామరాజు



మనకి తెలిసినవాడు. మన దృష్టిలో ఎందుకూ కొరగానివాడు ఒకడు బాగుపడిపోతున్నాడు. బాబోయ్! అని భమికిపాటివాను పర్వతాలు. పానకాలు బృందంచేత పడిపించారు. ఈ తత్త్వం మనలో వున్నంతగా బహుశా మరి ఏ దేశంలోని వారిలోనూ లేదేమో?

ఇతర దేశాలతో, ముఖ్యంగా జపాన్‌తో పోల్చితే మనం సాధించిన అభివృద్ధి చాలా తక్కువ. మన దేశం స్వాతంత్ర్యం సముపార్జించుకొన్న తరవాత, కాలపరిమితి దృష్ట్యా కూడా. ఇందుకు కారణాలు అన్వేషించక తప్పదు.

ఏమైనా మనం వెనుకబడి వుండడానికి, ఇంకొక విధంగా చెప్పాలంటే ఇతర దేశాలు మనకన్న చాలా అధికంగా స్వల్పకాలంలో అభివృద్ధి సాధించడానికి మన దృక్పథానికి, ఇతర దేశాలవారి దృక్పథానికి వున్న మౌలికమైన భేదం మాత్రమే ముఖ్యమైన కారణం.

ఆ అన్వేషణలో భాగంగా మన సత్వ పరిశీలనకు, అవగాహనకు ఉపయుక్తం కాగలదన్న అభిప్రాయంతో గతంలో కొన్ని సంఘటనలను వర్తమానంతో ముడిపెట్టే ప్రయత్నమిది.

అది పల్లె కాదు. పట్టణమూ కాదు. నామమాత్రంగా నగరంలో ఉండే హంగులన్నీ ఉన్న పట్టణం వంటి పల్లె.

ఒక హైస్కూలు ఉంది

ఆ హైస్కూలుకొక ప్రధానోపాధ్యాయుడు ఉన్నాడు.

ఆ హెడ్‌మాస్టర్ ఆ హైస్కూలులో చదువుకొన్నాడో లేదో ఇదమిత్థంగా గుర్తు లేదు కాని- ఆయన మాత్రం ఉపాధ్యాయుడుగా తన జీవితాన్ని ఆ హైస్కూలుకే అంకితం చేశాడు.

ఆ హెడ్‌మాస్టర్‌కు భార్య ఉంది.

పిల్లలు లేరు.

ఆయనకు రాబడి తక్కువ. ఖర్చుకూడా తక్కువే.

అయితే ఏమి లాభం? ఆయన మిగుల్చుకొన్నది శూన్యం. ఇందుకు కారణం లేకపోలేదు.

డబ్బు లేదు. ఫీజుకట్టలేను. ఇంక చదువు మానేస్తానని ఒకరు—

తిండి లేదు. బ్రతుకుతెరువు చూసుకొనడానికి స్కూలు విడిచిపోతాను అని ఒకరు—

ఉండడానికి లేదు. స్కూలు మాట దేవుడెరుగు. ఊరు విడిచిపోతానని ఒకరు—

ఇలా ఆయన ఉద్యోగంలో వున్నంత కాలమూ ఎవరో ఒకరు ఎప్పుడూ ఆ హెడ్ మాస్టర్ దగ్గరికి వస్తూనే ఉండేవారు.

ఆయన వారిని ఆదుకొనేవారు ఇంట్లో పెట్టుకొని. తిండి పెట్టి. ఫీజు కట్టి— ఇలా కావలసినదంతా చేసి. కన్న తల్లిదండ్రుల కన్న మిన్నగా ఎందరో విద్యార్థులను పెంచి పెద్ద చేశారా భార్యాభర్తలు

రెక్కలు వచ్చాయి. పిట్టలు ఎగిరిపోయాయి. ఉద్యోగం మాత్రమే జీవనాధారంగా బ్రతికిన ఆ హెడ్ మాస్టర్‌కు ఆ రోజుల్లో పెన్షన్ లేదు. మరి ఏ ఇతర సౌకర్యమూ లేదు. మిగుల్చుకొన్నది అంత

కన్నా లేదు. హెడ్ మాస్టర్ రెక్కలు తెగిపోయాయి ఒకరి సహాయం అర్థించడానికి ఆభిజాత్యం అడ్డు వచ్చింది.

రోజు గడవడం కష్టమైంది.

వస్తులు ప్రారంభమయ్యాయి.

హెడ్ మాస్టరు మంచానపడ్డాడు.

ఆ సమయంలో—

ఎప్పుడో ఆయన ఇంట ఉండి ఆయన తిండితిని ఈనాడు పెద్ద పదవిలో ఉన్న డాక్టరు ఒకడు— ఆ ప్రాంతానికి చెందినవాడు— వచ్చాడు. హెడ్‌మాస్టర్ని చూసిపోదామని ఆయన ఇంటికి వెళ్ళాడు. చూశాడు. చూసిన తరవాత 'బాగున్నారా, మాస్టారూ?' అని అడగలేక పోయాడు

హెడ్ మాస్టర్ని చూడగానే ఒక నిర్ణయానికి వచ్చాడు.

ఉద్యోగం విడిచిపెట్టేశాడు.

హెడ్‌మాస్టరు ఇంటకి దగ్గరగా నివాసం ఏర్పరచుకొన్నాడు. ప్రాక్టీసు మొదలు పెట్టాడు.

ముఖ్యమైన ఉద్దేశం హెడ్‌మాస్టర్ని, ఆయన భార్యను అన్నివిధాల ఆదుకొనడం.

కొడుకుగా— ఆ భార్యాభర్తలు అడ్డు చెప్పలేదు మరి.

డాక్టర్ అంతటితో ఊరక ఉండలేదు.

తనతోబాటు హెడ్‌మాస్టరు ఇంట ఉండి చదువుకొన్న ముగ్గురు నలుగురు మిత్రులకు మాస్టారి పరిస్థితి తెలియపరచడం తన విధి అనుకొన్నాడు. తెలియపరచాడు. వాళ్లూ అలాగే తమ తమ మిత్రులకు తెలియ చేశారు.

కొంతకాలం గడిచేసరికి ఆ ప్రాంతంలో, హెడ్‌మాస్టరు ఊరు కేంద్రంగా, చుట్టుపట్ల అన్ని ప్రదేశాలలోను ఆస్పత్రులు, పాఠశాలలు, పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు ఎన్నో వెలిశాయి. యజమానులందరూ హెడ్ మాస్టరు బిడ్డలే

ఆయన పనిచేసిన హైస్కూలు ప్రైవేటు విద్యా సంస్థ. ఆ స్కూలు కమిటీకి విషయం విపులంగా తెలిసింది.

కమిటీ సమావేశమై ఒక తీర్మానం ఆమోదించింది- హెడ్‌మాస్టరు రిటైర్ అయినా రిటైర్ అయిన తేదీ నుంచి బ్రతికి ఉన్నంత కాలమూ ఆయనకు జీత భత్యాలు చెల్లించాలి అంటూ.

ఇక చెప్పవచ్చే దేముంది?

తెల్లవారి లేస్తే చాలు— ఒకరి తరువాత ఒకరు-'బాగున్నారా, మాస్టారూ?' అంటూ ప్రవాహంలా బిడ్డలు వస్తూ ఉంటారు.

కమిటీ జీతంతో నిమిత్తం ఏముంది? ఆయన ధర్మమా అని అందరూ ఈనాడు భాగ్యవంతులేకదా?

హెడ్ మాస్టరు. ఆయన భార్య ఆలన పాలన చూసుకొంటారు.

ఇది నిజంగా జరిగితే ఎంత బాగుండును అనిపిస్తుంది!

ఇది నిజంగా జరిగినదే. కథ కాదు. అయితే మన దేశంలో జరిగినది మాత్రం కాదు- దురదృష్ట వశాత్తు!


రుధిరోద్గారిలో డీలక్స్ వారి
నూతన కానుకలు!

| | | |
|---|---|---|
| అగ్నిశిఖ | వాసిరెడ్డి సీతాదేవి ........ | 15.00 |
| ఉరితాడు | " ........ | 8.00 |
| విధి వినోదం | లక్ష్మి ........ | 18.00 |
| పగిలిన పడవ | మాలతీ చందూర్ ........ | 14.00 |
| ప్రేమకిరీటం | పాటిబండ్ల విజయలక్ష్మి | 12.50 |
| వైశాలిని | నగశిరోమణి ........ | 14.00 |
| మరో అమ్మాయి కథ | నగ్నభైరవ ........ | 7.50 |

మరియు
(ఆంధ్రుల అభిమాన రచయిత్రి)
మాదిరెడ్డి సులోచనగారి
మామూలు మనిషి...... 12.50

మీరు చదివారా!
విడుదలైన అనతికాలంలోనే 12,000 కాపీలకు పైగా
అమ్ముడయిన ......బ్ర॥శ్రీ॥ మధిర సుబ్బన్న దీక్షితులుగారి
కాశీమజిలీకథలు 12 భాగములు | ఒక్కొక్క భాగం..... 20.00
విడివిడిగా గాని, మొత్తం సెట్టుగా గాని లభించును.
డీలక్స్ పబ్లికేషన్స్ ఏలూరు రోడ్, విజయవాడ-2



